# మరోసారి అవకాశం ఇవ్వండి

◆ కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

పెద్దకొత్తపల్లి, నవంబర్ 27: కొల్లాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశాను.. మరోసారి ఎన్నికల్లో ఓట్లు వేసి ఆశీర్వదించండి అని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కల్వకోల్ సాతాపూర్ చెన్నప్రరావు పల్లిలో ఇంటింటి ప్రచారం ఎమ్మెల్యే బీరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెద్దకొత్తపల్లి మండలం అభివృద్ధి కొరకు తనవంతు శాయశక్తులా కృషి చేశానన్నారు. కల్వకోలులో రూ.కోటి యాభై లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు, ఇతర నిర్మాణ కొరకు దాదాపు మూడు కోట్ల నిధులు మంజూరు చేయించానన్నారు. గ్రామాల్లో అనారోగ్యాలకు గురైన పేద ప్రజలను అన్నివిధాలా ఆదుకొని చికిత్స చేయించానని అన్నారు. రైతులు సాగునీటి కొరకు ఇబ్బందులు ఎదుర్కొంటుంటే బాచారం హై లెవెల్ కెనాల్ పనులను మంత్రి నిరంజన్ రెడ్డితో కలిసి పనులను చేపట్టేందుకు శంకుస్థాపన చేశానని ఆయన తెలిపారు.

గత 19 సంవత్సరాలలో అన్ని రంగాలలో నియోజకవర్గాన్ని పట్టించుకోని జూపల్లి ఎన్నికల్లో కళ్లిబల్లి మాటలు ప్రజలకు చెబుతున్నాడని, మరోసారి కొల్లాపూర్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయడానికి ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గణేష్ రావు సింగిల్ విండో చైర్మన్ రాజా గౌడ్. ఎంపీటీసీ వెంకటస్వామి నాయకులు శ్రీనివాసులు ప్రేమ్ రాజారావు ధర్మారెడ్డి సింగిల్ విండో వైస్ చైర్మన్ రాము యాదవ్ గిరిప్రసాద్ ఉన్నారు.



కల్వకోల్‌లో ఎన్నికల సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

## బీరాన్ని ఆదరించండి



గోవర్ధనగిరిలో ప్రచారం నిర్వహిస్తున్న బీరం విజయమ్మ

వీపనగండ్ల, నవంబర్ 27 : కొల్లాపూర్‌ను అన్నింటా అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి మరోసారి అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే సతీమణి బీరం విజయమ్మ కోరారు. సోమవారం మండలంలోని గోవర్ధనగిరి తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొల్లాపూర్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు బీరాన్ని ఆదరించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సురేశ్‌రెడ్డి, శేఖర్, మహేశ్వర్‌రెడ్డి, బిచ్చన్న, రాముడు, శివ, గంగాధర్, శేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

## జూపల్లి నిర్వాకంతోనే రైతులకు అన్యాయం

• మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి



కొల్లాపూర్‌లో మీడియాతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి, పక్కన అభిలాశ్‌రావు

కొల్లాపూర్, నవంబర్ 27: కల్వకుర్తి ఎత్తిపోతల పథకం నిర్మాణంలో మాజీ మంత్రి జూపల్లికృష్ణారావు నిర్వాకం మూలంగానే ఆయకట్టు రైతులకు తీరని అన్యాయం చేశారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి ఆరోపించారు. పంప్‌హౌస్ డయా వెడల్పును 9 మీటర్ల నుంచి 7 మీటర్లకు తగ్గించి రైతులకు నష్టం చేశారని ధ్వజమెత్తారు. సోమవారం సాయంత్రం పట్టణంలో ఎమ్మెల్యే బీరం నివాసంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు రంగినేని అభిలాశ్‌రావుతో కలిసి నాగం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కల్వకుర్తి ప్రాజెక్టులో ఐదు మోటర్లకుగాను మూడు మోటర్లు మాత్రమే పనిచేస్తున్నట్లు చెప్పారు. నాడు నీటి నిల్వకు సరిపోను రిజర్వాయర్లు నిర్మించనందున పూర్తిస్థాయి ఆయకట్టుకు సాగునీరు అందడంలేదని విచారం వ్యక్తం చేశారు. కొల్లాపూర్ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉన్న జూపల్లిని ఆదమరిచి గెలిపిస్తే కొల్లాపూర్, అచ్చంపేట, నాగర్‌కర్నూల్, కల్వకుర్తి నియోజకవర్గాల రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రంగినేని అభిలాశ్‌రావు మాట్లాడుతూ 19ఏండ్లు అధికారంలో ఉన్న మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఏనాడూ నిరుద్యోగులను పట్టించుకున్న దాఖలాలులేవని విమర్శించారు. తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంతాచారి విగ్రహం కోడేరులో విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని అడ్డుకున్న ప్రబుద్ధుడు జూపల్లి అని దుయ్యబట్టారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో ఇక్కడికి ఫుడ్ ప్రాసెస్సింగ్ సెంటర్, సింగవట్నం ఆలయం పునఃర్నిర్మాణానికి, నాయినేనిపల్లి ఆలయానికి నిధులు ఎందుకు మంజూరు చేయలేదని రంగినేని ప్రశ్నించారు. అనంతరం పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో పట్టణ ప్రజలనుద్దేశించి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ,మాజీమంత్రి నాగం జనార్దన్‌రెడ్డి మాట్లాడారు.అనతి కాలంలోనే ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని. ఆశీర్వదించి మరోసారి కారుగుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

## బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



శాగాపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ మౌనిక

పాన్‌గల్, నవంబర్ 27 : మండలంలోని శాగాపూర్, చిక్కేపల్లి, బండపల్లి, కొత్తపేటలో బీఆర్ఎస్ శ్రేణులు సోమవారం ఇంటింటి ప్రచా రం నిర్వహించారు. ఈ సందర్భంగా పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం అం దించిన సేవలు, సంక్షేమ పథకా ఆతోపాటు మళ్లీ అధికారంలోకి వస్తే చేపట్టే పథకాలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించారు. శాగాపూర్ గ్రామంలో సర్పంచ్ మౌనిక, బీఆర్ఎస్ నాయకులు తిరుపతయ్య ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కేతేపల్లిలో బీఆర్ఎస్ నాయకులు రాజేశ్వర్ రెడ్డి, జైపాల్‌రెడ్డి, హనుమంతురెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పనిచేసే నాయకుడు బీరాన్ని గెలిపిద్దాం

చిన్నంబావి, నవంబర్ 27: నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డిని కారుగుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించుకుందామని బీఆర్ఎస్ నాయకులు ఓటర్లను కోరారు. సోమవారం మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు , కార్యకర్తలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



అమ్మాయిపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## అన్నిరంగాల్లో కొల్లాపూర్ అభివృద్ధి

• పట్టణంలో ఇంటింటి ప్రచారంలో ఎంపీ రాములు, కురుమ విజయ్



కొల్లాపూర్‌లో 20వ వార్డులో ఇంటింటి ప్రచారంలో ఎంపీ రాములు, మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మీచారి

కొల్లాపూర్, నవంబర్ 27: అనతికాలంలోనే కొల్లాపూర్ పట్టణాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిని ఆశీర్వదించి మరోసారి గెలిపించాలని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు పోతుగంటి రాములు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కురుమ విజయకుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మీచారి ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం సాయంత్రం పట్టణంలో 20వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి బీరం గెలుపు కోసం వారు ఇంటింటి ప్రచారం చేపట్టారు. హర్షవర్ధన్‌రెడ్డి ఎమ్మెల్యేగా వచ్చాక పట్టణంలో డివైడర్లు, సర్కిళ్ల సుందరీకరణ, పార్కు, అన్ని వార్డుల్లో అంతర్గత సీసీరోడ్లు, సైడ్రైన్లు నిర్మాణం, పట్టణంలో ఆర్డీవో , ఆర్అండ్‌బీ సబ్ డివిజన్ కార్యాలయం, హార్టికల్చర్ పాలిటెక్నిక్ కాలేజీని ఏర్పాటు చేయించారన్నారు. మీ కుటుంబంలో ఓ బిడ్డగా, తమ్ముడిగా, అన్నగా భావించి హర్షవర్ధన్‌రెడ్డిని, కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



నక్కలపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

పెద్దకొత్తపల్లి, నవంబర్ 27: మండలంలోని సాతాపూర్, కల్వకోల్, నక్కలపల్లి, వెన్నచర్ల, పెద్దకొత్తపల్లి, జొన్నలబొగుడ తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మహిళా కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరిస్తున్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## సంక్రాంతి పండుగ వేషగాళ్లను నమ్మొద్దు

◆ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూరెడ్డి రఘువర్ధన్‌రెడ్డి

కోడేరు నవంబర్ 27: సంక్రాంతి పండుగకు పగటి వేషగాళ్లు వచ్చినట్లు కాంగ్రెస్ బీజేపీ నాయకులు ఓట్లు అడుక్కోవటానికి వస్తున్నారని, వారిని నమ్మవద్దని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూరెడ్డి రఘువర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని టాకూర్ తండా, మూలమడతతండా, కర్నెబండ తండాలకు చెందిన దాదాపు 200 మంది కాంగ్రెస్ కార్యకర్తలు సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలో సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 19ఏళ్ల చేయని అభివృద్ధి ఇప్పుడు ఎలా చేస్తాడో నిలదీయాలని పిలుపునిచ్చారు. కాబట్టి వారిని నమ్మి మోసపోవద్దని మంది మాటలు పట్టుకొని మారు మనుం పోతే మల్ల వచ్చేటాళ్లకు మన ఇళ్లే ఆగమవుతుందని గుర్తు చేశారు. అభవివృద్ధిని ఆకాంక్షించి పిలిస్తే పలికే బీఆర్ఎస్ అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మెన్ కిషన్‌నాయక్, విండో డైరెక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన గిరిజనులతో రఘువర్ధన్‌రెడ్డి నాయకులు

## అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

పాన్‌గల్, నవంబర్ 27: రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి కాంగ్రెస్, బీజేపీ పార్టీలనుంచి బీఆర్ఎస్‌లోకి నాయకులు, కార్యకర్తలు వలస వస్తున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాష్‌రావు, ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి అన్నారు. మండలంలోని బుసిరెడ్డిపల్లిలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచ్ జనార్దన్‌గౌడ్ వారి అనుచరులు 10మంది కార్యకర్తలు సోమవారం వారి సమక్షంలో ఆపార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కొల్లాపూర్ ప్రాంతం అభివృద్ధే లక్ష్యంగా సేవలందిస్తున్న బీరం హర్షవర్ధన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల కన్వీనర్ వెంకటయ్యనాయుడు, ప్రసాద్‌రెడ్డి, అడ్వకేట్ రవికుమార్ పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న నాయకులు, కార్యకర్తలు